క్లుప్తంగా

'జెడ్పీ చైర్‌పర్సన్‌ను కించపరచడం సరికాదు'

కాటారం : దళితురాలైన జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిని సరైన ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు వివక్ష చూపుతూ కించపర్చడం పద్ధతి కాదని మాలమహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడు చకినాల ప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుజనులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో ఓ దళితురాలైన ప్రజాప్రతినిధికే సరైన గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా పలువురు అధికారులు ఇదే విధంగా వ్యవహరించారన్నారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం అయితే మాలమహానాడు పక్షాన ఆందోళన చేపడుతామని ప్రశాంత్ హెచ్చరించారు.

గీతాముఖర్జీ జీవితం ఆదర్శం

భూపాలపల్లి అర్బన్ : గీతాముఖర్జీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ తెలిపారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం రావి నారయణరెడ్డి భవనంలో గీతా ముఖర్జీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. గీత ముఖర్జీ సామాజిక కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించారన్నారు. రాజకీయంగా కూడా ఎంతో రాణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మోట పలుకుల సుజాత, నాయకులు అనిత, కంచ ఐలమ్మ, అన్నం రామ్ అక్క, వెంకటమ్మ పాల్గొన్నారు.

కమిటీల ఎన్నిక

భూపాలపల్లి రూరల్ : సేవాలాల్ సేనా అర్బన్ మండల కమిటీలను జిల్లా కేంద్రంలో ఆదివారం ఎన్నుకున్నారు. సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు భూక్యా నరేష్ కమిటీల వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడిగా రాంసింగ్, మహిళ అధ్యక్షురాలిగా సుగుణ, ఉపాధ్యక్షురాలిగా చంద్రకళ, యువజన అధ్యక్షుడిగా రఘుపాల్, భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా సందీప్, ఉపాధ్యక్షుడిగా చందు, రైతువిభాగం అధ్యక్షుడిగా వాలనాయక్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా తిరుపతిని ఎన్నుకుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాలు నాయక్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ నాయకపోడు..

మహాముత్తారం : మండలకేంద్రంలో ఆదివారం ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షుడు గొట్ట భూమయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రామచంద్రం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రామినేని వెంకటరాజం, ఉపాధ్యక్షుడిగా గందె లస్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇనుముల మల్లేష్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బెల్లంకొండ బొందయ్య, కోశాధికారిగా ఒల్లాల సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు రమేష్, రాకేష్, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, ఇనుముల సంతోష్, గాదె రవిందర్, బోద రాజు, బైరి కొమ్మయ్య, గుంటినాగరాజు, శంకర్,మల్లేష్, రాజబాపు, గొరికె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్: మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా అందించే రుణాల కోసం దరఖాస్తులకు నేడు(సోమవారం) చివరి అవకాశం అని మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ ఇర్ఫాన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీ సేవాల్లో దరఖాస్తు చేసిన పత్రాలతో పాటు, ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడికార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ సెట్లను సకాలంలో మున్సిపాలిటీ కార్యాలయంలో అందించాలన్నారు.

గుడుంబా స్వాధీనం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణ పరిధిలోని మంజూర్‌నగర్‌లో గుడుంబాను పట్టుకున్నట్లు సీఐ రాజిరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పక్కా సమాచారం మేరకు ఆదివారం మంజూర్‌నగర్‌లో గంట మదునయ్య, బోతుల రమా అనే ఇద్దరి ఇంటి పరిసరాల్లో దాడులు నిర్వహించి గుడుంబా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు మదునయ్య వద్ద 14లీటర్లు, రమా వద్ద 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

చిట్యాల మండలం పాసిగడ్డతండాలో..

చిట్యాల : మండలంలోని పాసిగడ్డతండా గ్రామానికి చెందిన లావుడ్య రాజేందర్ అక్రమంగా గుడంబాను తరలిస్తుండగా ఆదివారం పట్టుకున్నట్లు ఏఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. ఏఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అటుగా వెళ్తున్న వ్యక్తి అనుమాదస్పదంగా కనబడడంతో అతని వద్ద తనిఖీ చేయగా 20 లీటర్ల గుడంబా దొరికినట్లు తెలిపారు. గుడంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కల్వర్టును ఢీకొట్టిన కారు

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన సమీపంలోని కల్వర్టును మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచకు చెందిన కారు అదుపు తప్పి ఆదివారం ఢీకొట్టింది. అందులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నెరవేరుతున్న ఏళ్ల నాటి కల

గుమ్మడిదొడ్డి నుంచి ఎడ్జర్లపల్లి వరకు రహదారి మంజూరు

● కొనసాగుతున్న విస్తరణ పనులు



పాత రోడ్డు తొలగింపు పనులు

వాజేడు : అనేక ఏళ్ల నాటి కల సాకారమౌతోంది. మండలంలోని గుమ్మిడిదొడ్డి గ్రామం నుంచి ఎడ్జర్లపల్లి వరకు రహదారి మంజూరైంది. విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుమ్మడిదొడ్డి–వాజేడు నడుమ సరైన రహదారి లేక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే డబుల్ రోడ్డు వేయాలని కోరుతూ ప్రజలు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల ఆశ కలగానే మిగిలింది. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం తుమ్మల నాగేశ్వర్‌రావు ఆర్ అండ్ బీ మంత్రిగా రహదారి మంజూరు చేస్తానని భారీ బహిరంగ సభ సాక్షిగా హామీ ఇచ్చారు. అయినా అది నెరవేరలేదు. అనంతరం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. పంచాయతీ రాజ్ రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించడానికి ఆర్ అండ్ బీ శాఖకు పనులు అప్పగించారు. ప్రభుత్వం గుమ్మడిదొడ్డి నుంచి ఎడ్జర్లపల్లి వరకు 12 కిలోమీటర్ల మేర రహదారి మంజూరు చేసినట్టు తెలిసింది. అందులో భాగంగా ఇప్పటికే సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు.

కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

గుమ్మడిదొడ్డి నుంచి ఎడ్జర్లపల్లి వరకున్న పంచాయతీ రాజ్ రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి అనుగుణంగా విస్తరణ పనులు చేపట్టారు. రహదారి పూర్తిగా పాడైన చోట జేసీబీ సాయంతో పాత రహదారిని తొలగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను, తుప్పలను తొలగించారు. రహదారికి ఇరువైపులా మొరంతో నింపుతున్నారు. త్వరలోనే పూర్తిస్థాయి పనులు చేపట్టనున్నట్టు సమాచారం.



గుమ్మడిదొడ్డి–వాజేడు నడుమ తీసిన రోడ్డు



సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్)

హైవేను వదిలి..

163 నంబర్ జాతీయ రహదారి మండల కేంద్రం మీదుగా వెళ్లాల్సి ఉంది. పూర్తిస్థాయి సర్వేలు నిర్వహించి రహదారికి అనుకూలంగా ఉన్న సమయంలో కొందరు స్థానికులు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేయించి రహదారిని మండల కేంద్రానికి దూరం నుంచి వెళ్లేలా చూశారన్న వ్యాఖ్యలున్నాయి. హైవే రహదారి మండల కేంద్రం నుంచి లేకపోవడం మండల కేంద్రానికి వచ్చే జగన్నాథపురం–వాజేడు, పూసూరు–వాజేడు, గుమ్మడిదొడ్డి–వాజేడు రహదారులు పూర్తిగా పాడైపోయి ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తున్నాయి. మండల కేంద్రానికి బస్సులు కూడా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో రహదారి మంజూరు కావడంతో ప్రజల్లో ఎనలేని ఆనందం కనపడుతోంది.



పూసూరు–ఎడ్జర్లపల్లి మధ్య ఉన్న రోడ్డు

ఇసుక లారీ బోల్తా..

● డీఎంహెచ్ఓ చొరవతో ట్రాఫిక్ క్లియర్



చెట్టును తొలగిస్తున్న డీఎంహెచ్ఓ, ఇతరులు

ఎస్ఎస్ తాడ్వాయి : ఇసుక లారీ బోల్తా పడి ట్రాఫిక్ జామ్ చోటు చేసుకుంది. అదే సమయంలో ఆ దారిపై ప్రయాణిస్తున్న డీఎంహెచ్ఓ చొరవ తీసుకోవడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. స్థానికంగా చర్చనీయాంశంగా మారిన ఈ ఘటన వివరాలిలా.. ములుగు–ఏటూరునాగారం జాతీయ రహదారిపై తాడ్వాయి, పస్రా గ్రామాల మధ్య జలగలంచ బ్రిడ్జి సమీపంలో ఇసుక లారీ ఆదివారం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. కాగా డ్రైవర్, క్లీనర్‌లకు ఎలాంటి గాయాలు కానప్పటికీ ఇసుక రోడ్డుపై పడడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆ సమయంలోనే తన వాహనంలో పస్రా నుంచి తాడ్వాయికి వెళ్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య సమస్యను గమనించి పరిష్కారానికి నడుం బిగించారు. రోడ్డుపై పడిన ఇసుకను ప్రయాణికుల సహకారంతో తొలగింపజేశారు. అలాగే రోడ్డు పక్కనే పడిపోయి ఉన్న చెట్టునూ తొలగించారు. రాకపోకలు సజావుగా సాగేలా కృషి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వెంకటేశ్వర్‌రావు అక్కడకు చేరుకుని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఇసుక లారీ బోల్తా పడగా ఎవరికీ ప్రాణాపాయం, గాయాలు లేకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. రాకపోకలు యదావిధిగా కొనసాగాయి.

సమాజసేవలో యువత కీలకం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై రమేశ్

ఏటూరునాగారం : సమాజసేవలో యువత భాగస్వామ్యం కీలకమని ఎస్సై రమేశ్ తెలిపారు. జనసేనపార్టీ మండల ఇన్‌చార్జ్ కొండగొర్ల వెంకీ (సాయి) పార్టీ సిద్ధాంతాలను 'యువశక్తి' నినాదంతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. సమాజసేవలో యువత ముందు వరసలో నిలవాలని సూచించారు. అనంతరం వెంకీ (సాయి) మాట్లాడారు. సమసమాజ నిర్మాణంలో యువజన పాత్ర కీలకమని చెప్పారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా ఆలోచించాలని సూచించారు. ఈనెల 12న శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో తలపెట్టిన యువశక్తి సభలో పాల్గొనేందుకు శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యూత్ లీడర్ ఉపాధ్యక్షుడు కొండగొర్ల పవన్, జనసైనికులు నాగరాజు, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న జగదీశ్

ములుగు రూరల్ : మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి జెడ్పీ హైస్కూల్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ఆదివారం తనిఖీ చేసి మాట్లాడారు. స్టోర్ రూం, అదనపు తరగతి గదులను, ప్రహరీ పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాల పేరుతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ నేరెళ్ల గోపి, ఎంపీటీసీ ప్రభాకర్, రమేష్, సంతోష్, మొగిలి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగజ్యోతి

ఎస్ఎస్ తాడ్వాయి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి మండల ఇన్‌చార్జ్ పి.మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆమె హాజరై మాట్లాడారు. మండలంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. అనంతరం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పోగు రాజేష్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో జాతర మాజీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, ఏటూరునాగారం డీసీసీ డైరెక్టర్ కురసం పురుషోత్తం, మహిళా మండలి అధ్యక్షురాలు నాగమ్మ, నాయకులు బండారు చంద్రయ్య, గుర్రం సమ్మిరెడ్డి, లింగాచారి, సర్పంచ్ గొరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

● ములుగు ఎమ్మెల్యే సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ఏటూరునాగారం : కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడుతున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో తొలుత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న జన్మదిన నేపథ్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతక్క మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను పని చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అనేక హామీలు గుప్పించి ఓట్లు దండుకుని కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమాన్ని విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. ఈ క్రమంలో విసిగిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో కన్నాయిగూడెం జెడ్పీటీసీ నామా కరంచంద్ గాంధీ, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, ఎస్టీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, దాసరి సుధాకర్, పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, చెన్నూరి బాలరాజ్, అఫ్సర్ పాషా, జయరాం రెడ్డి, చిన్న ఎల్లయ్య, విజయకుమార్ పాల్గొన్నారు.

ఉద్యమకారుడి మరణం లోటు

ములుగు రూరల్ (గోవిందరావుపేట) : తెలంగాణ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ మరణం తీరని లోటని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన మల్లికార్జున్ మృతి చెందగా సీతక్క గ్రామానికి చేరుకుని ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మల్లికార్జున్ మృతి బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆమె వెంట టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, సర్పంచ్ ముద్దబోయిన రాము, నాయకులు పన్నాల ఎల్లారెడ్డి, దాసరి సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, మధు తదితరులున్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

బ్రహ్మోత్సవాలకు వేళాయె..

ముస్తాబైన కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం

● 10న స్వామి వారి కల్యాణం
● 14న భోగి, 15న సంక్రాంతి, బండ్లు తిరుగుట



వీరభద్రస్వామి ఆలయం

భీమదేవరపల్లి: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరొందిన కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబయ్యాడు. ఏటా సంక్రాంతి పండుగకు జరిగే జాతర ఉత్సవాలను సుమారు 20 రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. జాతరలో ప్రధాన ఘట్టమైన వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారల కల్యాణం ఈనెల 10న నిర్వహించనుండగా.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజన్న తెలిపారు.

ప్రధాన ఘట్టాలు

10న సాయంత్రం 6.20 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం, 13న లక్ష బిల్వార్చన, 14న భోగి పండుగ, 15న సంక్రాంతి, బండ్లు తిరుగుట, 16న నాగవెల్లి, పుష్పయాగం, 17న త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలు, స్వామివారి గ్రామ పర్యటన ఉంటాయి.

జాతరలో సేవలిలా..

జాతరలో ఎంపీడీఓ భాస్కర్, ఎంపీఓ నాగరాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సేవలు, ముల్కనూర్, వంగర పీహెచ్‌సీల ఆధ్వర్యంలో వైద్య సేవలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శ్వేత, రాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో తాగునీరు, హనుమకొండ, వరంగల్, హుస్నాబాద్, హుజూరాబాద్ బస్ డిపోల ఆధ్వర్యంలో 14, 15, 16 తేదీల్లో కొత్తకొండకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్, ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో 300 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

జాతర ఏర్పాట్లు పూర్తి..



వీరభద్రస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆలయంలో, ఆలయ ఆవరణలో సైతం ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.

– కిషన్‌రావు, ఆలయ ఈఓ

అందరి సహకారంతో..



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయం, సహకారంతో ముందుకెళ్తున్నాం. జాతరలో భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

– కుమారస్వామి, ఆలయ చైర్మన్

మల్లంపల్లిని మండలం చేయాలి



నిరసన తెలుపుతున్న సాధన సమితి నాయకులు

ములుగు రూరల్: అన్ని అర్హతలు ఉన్న మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు. మండల పరిధిలోని మల్లంపల్లిలో ఆదివారం సాధన సమితి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేస్తున్నా మల్లంపల్లి మండల ఏర్పాటుపై స్పందించకపోవడం దారుణమన్నారు. మండల ఏర్పాటుపై నిరసనలు తెలుపుతున్న సాధన సమితి నాయకుల నోర్లు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు తప్పా ప్రజల ఆకాంక్షను నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు వెంటనే రాజీనామాలు చేసి ప్రజల ఆకాంక్షకు కట్టుబడి పని చేయాలన్నారు. లేని పక్షంలో స్థానిక అధికార పార్టీ నాయకులు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కానుగంటి సతీష్, రవి, అనిల్, సంపత్, రాము, ప్రభాకర్, మహేందర్, నాగరాజు, శ్రీను, కోటి, శ్యామ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్



మాట్లాడుతున్న లింగారావు

మొగుళ్లపల్లి: సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినట్లు పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలునేని లింగారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఎలాంటి పదవి లేకున్నా ప్రజల కష్టాలను తెలుసుకుని పోరాటం చేస్తున్న నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావుపై బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరైంది కాదన్నారు. మండలంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఎమ్మెల్యే, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండ రవి, క్యాతరాజు రమేష్, ఒనపాకల ప్రసాద్, రాజు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

కోతుల నుంచి కాపాడాలి

భూపాలపల్లి రూరల్: పట్టణంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని బీజేపీ అర్బన్ ఉపాధ్యక్షుడు కొరె సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటి నుంచి పట్టణ వాసులను రక్షించించే విధంగా మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. కోతులు ఇళ్లలో చొరబడి వస్తువులను ఎత్తుకు పోతున్నాయని, ప్రజలను గాయాలపాలు చేస్తున్నాయని తెలిపారు.

కార్యకర్తలతో మమేకం కావాలి

భూపాలపల్లి రూరల్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ.. ప్రజలతో మమేకం కావాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐయిత ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన హాత్‌సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా, మండల, బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటిని తడుతూ.. పార్టీ విధివిధానాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, నాయకులు దేవన్, పుప్పాల రాజేందర్ పాల్గొన్నారు.

సత్యనారాయణను కలిసిన నాయకులు

చిట్యాల: మండలంలోని గుంటురూపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావును హన్మకొండలోని అతడి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మక్కెన కార్తీక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దన నాగరాజు, నాయకులు శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన గంగాధరి రాజు, అముదాలపల్లికి చెందిన ఓదేలు, కొడేల మల్లయ్య, అల్లం ఎంకులు, బావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన అలువాల రాజవీరు, తోట రమణయ్య, చల్లగరిగ గ్రామానికి చెందిన కర్రె నర్సింహారెడ్డి, మేకల రాజయ్య, తోనగర్ నరసింగం, బామర్ రంగుబాయ్, జూకల్ గ్రామానికి చెందిన చిదిరాల రాజయ్య అనారోగ్యాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదివారం పరామర్శించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శులు ఎరుకోండ రాజేందర్, రవీందర్‌రావు, తదితరులున్నారు.

టేకుమట్ల(రేగొండ): రేగొండ తిరుమలగిరి గ్రామానికి చెందిన శ్రీపతి చంద్రమౌళి, గోరికొత్తపల్లికి చెందిన రాజయ్య, రామగుండాలపల్లికి చెందిన రమేశ్, నిజాంపల్లికి చెందిన బొమ్మకంటి బక్కయ్య ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలను సత్యనారాయణరావు పరామర్శించారు.